

సమావేశంలో సుప్రీంకోర్టు న్యాయవాది వరప్రసాద్, తదితరులు

నౌహీరా షేక్ అరెస్ట్ అవాస్తవం

బంజారాహిల్స్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): నౌహీరా షేక్ అరెస్ట్ అయినట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని సుప్రీం కోర్టు న్యాయవాది, హీరా గ్రూప్స్ లీగల్ హెడ్ వర ప్రసాద్ తెలిపారు. బంజారాహిల్స్‌లోని హీరా గ్రూప్స్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు హీరా గ్రూప్‌నకు సంబంధించిన ఆస్తులను అమ్మి ఇన్వెస్టర్లకు బకాయిలు చెల్లించాలని సంస్థ ఛైర్‌పర్సన్ నౌహీ రా షేక్ ప్రయత్నాలు చేస్తున్నారని, ఆమె ప్రయత్నాలను అడ్డుకునేందుకు కొంత మంది తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. హీరా గ్రూప్ అధినేత్రి నౌహీరా షేక్‌పై ఈడీ చేసిన ఫిర్యాదుపై విచారణ కొనసాగుతుండగా, సదరు కోర్టు వెబ్‌సైట్‌లో నౌహీరా షేక్ అరెస్ట్ అంటూ కోర్టు వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసి తప్పుడు ప్రచారానికి కారణమయ్యారని ఆరోపించారు. ఈ చర్య తీవ్రమైన నేరమని దీనిపై తక్షణమే నాంపల్లి సెషన్స్ కోర్టులో సంప్రదించగా అక్కడి సిబ్బంది ఆశ్చర్యం వ్యక్తం చేయడమే కాకుండా ఆందోళనకు గురైనట్లు ఆయన తెలిపారు.

కోర్టుకు సంబంధం లేకుండా వివరాలు ఎలా అప్‌లోడ్ అయ్యాయో అర్థం కానీ పరిస్థితి నెలకొందని, ఇది తీవ్ర నేరంగా పరిగణిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో ఇటీవల ఈడీ నౌహీరా షేక్ బెయిల్ రద్దు చేయాలంటూ వేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించిందని తెలిపారు. తీర్పు రావడానికి మూడు రోజుల ఈనెల 15న షార్ట్ ఆర్డర్ పేరుతో గుర్తు తెలియని వ్యక్తులు నౌహీరా షేక్ అరెస్ట్ అయిందంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు ప్రారంభం అయ్యాయన్నారు. వాస్తవానికి నౌహీరా షేక్ బెయిల్‌రద్దు కాలేదని కేవలం రాజకీయంగా ఆమెను దెబ్బతీయడంతో పాటు ఇన్వెస్టర్లలో గందరగోళాన్ని సృష్టించేందుకే కొంత మంది రాజకీయ నేతలు ఈ చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నౌహీరా షేక్ హైదరాబాద్ పార్లమెంట్ నుంచి పోటీ చేయబోతున్న తరుణంలో ఆమె కక్షపూరితంగా ఎంఐఎం నేతలు ఈ విష ప్రచారానికి పూనుకున్నారని వారిపై పరువు నష్టం దావా వేస్తామని, తప్పుడు వార్తలను ప్రసారం చేస్తున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో న్యాయవాదులు రఘుబాబు, హేమాజాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేయాలి



సాయికుమార్‌ను సత్కరిస్తున్న తెలంగాణ గంగ తెప్పోత్సవ కమిటీ ప్రతినిధులు

ఖైరతాబాద్, మార్చి 20(ఆంధ్రజ్యోతి): పీవీ నరసింహారావు మార్గం (నెక్లెస్‌రోడ్)ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడంలో భాగంగా సాగర్‌ను ఆనుకొని ఉన్న గంగమ్మ దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని గంగ తెప్పోత్సవ కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. బుధవారం తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ ఛైర్మన్‌గా నియమితులైన మెట్టు సాయికుమార్‌కు హుస్సేన్‌సాగర్ గంగమ్మ దేవాలయం వద్ద గంగపుత్రుల పౌర సన్మానం జరిగింది. గంగ తెప్పోత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కమిటీ ఛైర్మన్ మల్కు మహేందర్ బాబుతో పాటు ప్రతినిధులు సాయిని సత్కరించారు. కార్యక్రమంలో గంగపుత్ర పెద్దలు కొప్పు పద్మ, అరుణ్‌జ్యోతి, సునీత, తెప్పోత్సవ కమిటీ ప్రతనిధులు రాజు, లింగం, సురేష్, జగదీష్‌బాబు, సత్యనారాయణ, రవిశంకర్ పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి



అభివాదం చేస్తున్న తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు

పంజాగుట్ట, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్, అధ్యయన వేదిక ఛైర్మన్ ప్రొఫెసర్ ఎన్.రాములు అన్నారు. నామినేటెడ్ పదవుల్లో ముదిరాజ్‌కు ప్రాతినిధ్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మహాసభ ఉపాధ్యక్షులు బి.యాదగిరి, బి.సత్తయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు ఎం.వరలక్ష్మితో కలిసి వారు మాట్లాడారు. 2009లో జారీ చేసిన జీవో 15ను పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుని, ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ-ఏ జాబితాలోకి మార్చాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి తమ సామాజిక వర్గానికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మహాసభ కార్యనిర్వాహక కార్యదర్శి దమ్మిగారి కనకయ్యరాజ్ కుమార్, బి.వెంకట్ ముదిరాజ్, చొప్పరి సోమయ్య పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యం



మాట్లాడుతున్న భూపాల్

పంజాగుట్ట, మార్చి 20(ఆంధ్రజ్యోతి): దేశంలో అత్యధికంగా ఉన్న బడుగు బలహీన వర్గాలను అధికారంలోకి తీసుకురావడమే తమ పార్టీ లక్ష్యమని ఆల్ ఇండియా బ్యాక్‌వర్డ్ పీపుల్ సునామీ పార్టీ జాతీయ అధ్యక్షుడు భూపాల్ అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ జనాభాలో 80 శాతానికి పైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు రాజ్యాధికారం దక్కడం లేదన్నారు. ఈ నేపథ్యంలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలలో చైతన్యం తీసుకొచ్చి అయా సామాజిక వర్గాల నుంచి గొప్ప నేతలను తీర్చిదిద్దడం కోసమే పార్టీని ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం నుంచి పోటీచేయగా, ప్రస్తుతం సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నట్టు ప్రకటించారు. పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఎం.స్రవంతిని నియమిస్తున్నామన్నారు.

బల్కంపేటలో ఆటో చోరీ

అమీర్‌పేట, మార్చి 20(ఆంధ్రజ్యోతి): బల్కంపేటలో పట్టపగలు చోరీ జరిగింది. లాక్ వేసి రోడ్డు పక్కన పార్క్ చేసిన ప్యాసింజర్ ఆటోను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకు పోయారు. ఈ సంఘటనకు సంబంధించి డీఐ జానకి రామ్ తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడ అడవి దేవరపల్లికి చెందిన గురులింగం బతుకు దెరువు కోసం నగరానికి వచ్చి బల్కంపేట ఆంధ్రాబ్యాంక్ లైన్‌లోని ఓ అద్దె ఇంట్లో ఉంటూ ఆటో నడిపిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. రోజు మాదిరిగానే ఉదయం ఆటో నడుపేందుకు వెళ్లి మధ్యాహ్నం 1 గంటకు ఇంటికి వచ్చి హ్యాండిల్ లాక్ వేసి రోడ్డు పక్కన నిలిపి భోజనం చేసేందుకు వెళ్లాడు. ఈ వ్యవధిలోనే గుట్టు చప్పుడు కాకుండా ఆటోను దొంగిలించుకుపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సీసీ ఫుటేజీలను జల్లెడ పడుతున్నారు.

పులిపిరికి అరుదైన చికిత్స

» ఆకుపసరుతో నిమిషాల్లో తొలగింపు



పులిపిర్లపై చికిత్స చేస్తున్న దృశ్యం

హైదరాబాద్, మార్చి 20: పులిపిర్లకు వడియార మల్లికార్జున (విశిష్ట పురస్కారం మరియు జాతీయస్థాయిలో "వైద్యశ్రీ" అవార్డు గ్రహీత) అరుదైన చికిత్స అందిస్తున్నారు. ఆకు పసరుతో నిమిషాల్లో శరీరంపై ఉన్న పులిపిర్లు తొలగిస్తామంటున్నారు. హైదరాబాద్‌లోని బాలాపూర్ రోడ్డు, ధాతు నగర్ కమ్యూనిటీ హాల్, రోడ్ నం.10, జై జగదాంబ ట్రేడర్స్ ఎదురుగా ఆయన పులిపిర్లకు చికిత్స అందిస్తున్నారు. ఈ నెల 20, 21, 22, 23 తేదీల్లో నాలుగు రోజుల పాటు వాటికి చికిత్స అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం పలువురికి పులిపిర్లు తొలగించారు.

చికిత్స పొందిన మహిళ మాటల్లో:
గతంలో ఒక మహిళ పులిపిర్లతో (అంతర్భాగాలు) ఎవరికి చూపించలేక బాధపడుతుండగా స్త్రీలకు ఇక్కడ ప్రత్యేకంగా సేవలు అందిస్తున్నారని తెలిసి ఇక్కడికి రాగా పరిష్కారం లభించడంతో సంతోషంగా ఉందని తెలిపారు. మరికొందరితో చర్చించి చికిత్సను గురించి పూర్తిగా తెలియపరిచి వారిని కూడా తనతో పాటు ఇక్కడికి తీసుకురావడం వారు కూడా చికిత్స అనంతరం సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఏ రకమైన పులిపిరినైనా సరే తాము సేకరించిన పొడిని తడిపిన దూదితో పులిపిరిపై అద్ది తక్షణమే తొలగిస్తామన్నారు. అనంతరం అదే పొడి మళ్లీ పులిపిరి తొలగించిన ప్రదేశంలో అద్దుతామన్నారు. ఈ వైద్యం అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 9440251969 నెంబర్లులోని సంప్రదించాలన్నారు.

'నా అల్లుడు డీఎస్పీ.. నిన్నూ.. నీ పిల్లలను జైలుకు పంపుతా'

- దిక్కున్నచోట చెప్పుకో అంటూ మహిళ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం
- కోర్టును ఆశ్రయించిన బాధితురాలు
- కూల్చివేతలు చేపట్టిన అధికారులు





కూల్చివేతలను అడ్డుకునేందుకు యత్నిస్తున్న కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి అతడి అనుచరులు, భవనం మొదటి అంతస్తులో కూల్చివేతలు చేపడుతున్న సిబ్బంది

యుసుఫ్‌గూడ, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): 'నీదిక్కున్న చోట చెప్పుకో.. నా వెనుక కార్పొరేటర్ ఉన్నాడు.. నా అల్లుడు డీఎస్పీ, నా కూతురు వాటర్‌వర్క్స్‌లో అధికారి' అంటూ ఓ వ్యక్తి మహిళల పట్ల దురుసుగా మాట్లాడాడు. తన ఇంటి పక్క స్థలాన్ని సదరు వ్యక్తి ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలంటూ కోర్టు ఆదేశాలు ఇవ్వడంతో బుధవారం అధికారులు కూల్చివేతలు చేపట్టారు. అక్కడికి చేరుకున్న అధికారులను స్థానికులు అడ్డుకునే ప్రయత్నం చేయడంతో రహ్మత్‌నగర్‌లో కూల్చివేత ఉద్రిక్తతకు దారి తీసింది. పోలీసుల సహకారంతో కూల్చివేతలు మొదలు పెట్టారు.

వివరాల్లోకి వెళ్తే...

రహ్మత్‌నగర్‌లోని అమర్‌పాయింట్-శాంతినికేతన్ స్కూల్ మధ్య వీధిలో గద్వాల శారదా బాయ్ తన స్థలంలో ఇళ్లు నిర్మించుకొని వాస్తు ప్రకారం దక్షిణ దిక్కులో కొంత స్థలం వదిలి ఆ స్థలంలో డ్రైనేజీ పైప్‌లైన్‌కు ఉపయోగిస్తూ తన పిల్లలతో నివాసం ఉంటున్నది. ఆమె కొద్ది రోజులు పిల్లలతో కలిసి సొంతూరుకు వెళ్లొచ్చే సరికి పక్కంటి వ్యక్తి ఎల్.బుచ్చయ్య నిర్మాణం చేస్తూ శారదా బాయ్ స్థలంలో ప్రహరీ కట్టాడు. శారదా బాయ్ తన స్థలంలో ప్రహరీ కట్టడం సరికాదని చెప్పడంతో బుచ్చయ్య గోడను తొలగిస్తానని తెలిపాడు. ఎన్నిరోజులైనా తొలగించకుండా నిర్మాణ పనులు చేస్తుండడంతో ఆమె ప్రహరీ తొలగించాలని మళ్లీ కోరింది. దీంతో బుచ్చయ్య కోపంతో 'నిన్నూ నీ పిల్లలను జైలుకు పంపుతా నా అల్లుడు డీఎస్పీ, నా కూతురు జలమండలి అధికారి, నాకు స్థానిక కార్పొరేటర్ పీఏ రజినీకాంత్ నా వెంట ఉన్నాడు' అని బెదిరించాడు. దీంతో శారదాబాయ్ పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. దీంతో ఆమె డీసీపీ విజయ్ కుమార్‌ను కలిసి తన గోడును విన్నవించుకుంది.

కోర్టు ఆదేశాల మేరకు..

డీసీపీ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 21వ తేదీ మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో నిర్మాణం యథావిధిగా కొనసాగుతోంది. దీంతో బాధితురాలు న్యాయం చేయాలని కోర్టును ఆశ్రయించింది. అక్రమంగా తన స్థలం ఆక్రమించడంతో పాటు జీ ప్లస్ ఆర్ మొత్తం ఏడు అంతస్తుల భవనం నిర్మాణం చేశారని కోర్టుకు విన్నవించింది. దీంతో అక్రమ భవనాన్ని కూల్చివేయాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

కోర్టు ఆదేశాల మేరకు బుధవారం పటాన్‌చెరువు మున్సిపల్ డిప్యూటీ కమిషనర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ నోడల్ ఆఫీసర్ ఏ.సురేష్ కూల్చివేతలు చేపట్టేందు కు వచ్చారు. స్థానిక కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి అతడి అనుచరు లు కూల్చివేతలను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. స్థానికంగా ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి కోర్టు ఆదేశాలను అడ్డుకోవడం సరికాదని సర్దిచెప్పడంతో అధికారులు అక్రమ నిర్మాణాన్ని కూల్చివేతలు చేపట్టారు.

సనత్‌నగర్ ఐటీఐని తరలించొద్దు



విద్యార్థులతో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ప్రసూన

సనత్‌నగర్, మార్చి 20(ఆంధ్రజ్యోతి): సుమారు 40 సంవత్సరాల క్రితం సనత్‌నగర్‌లోని ఇండస్ట్రీయల్ అవసరాల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఐటీఐని మార్చాలని హుటాహుటిన మెమో జారీ చేయడం దారుణమని మాజీ ఎమ్మెల్యే టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన అన్నారు. బుధవారం ఆమె ప్రిన్సిపాల్‌ను కలిసి కళాశాలను తొలగించొద్దని విన్నవించారు. ఈ సందర్భంగా ఆమె కళాశాల ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ.. ఇది పేద మధ్యతరగతి విద్యార్థులకు సాంకేతిక విద్యను దూరం చేసే ప్రయత్నమని, ఐటీఐని మార్చవొద్దని ఆమె డిమాండ్ చేశారు. కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించాలనే దురుద్దేశంతో సనత్‌నగర్ ప్రభుత్వ ఐటీఐని మల్లేపల్లికి మార్చాలనడం సరి కాదని, దీనిపైన ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి అజయ్, చీమ మహేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గణేష్, రాష్ట్ర కార్యదర్శి వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వివరణ

దీనిపై ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్‌ను వివరణ కోరగా... భవనం 40 సంవత్సరాల లీజు పూర్తి కావడంతో కళాశాలను మార్చుతున్నామని తెలిపారు.

కేబీఆర్ పార్కులో ప్రపంచ పిచ్చుకల దినోత్సవం



విద్యార్థులు వేసిన చిత్ర లేఖనం

బంజారాహిల్స్, మార్చి 20(ఆంధ్రజ్యోతి): ప్రపంచ పిచ్చుకల దినోత్సవం బంజారాహిల్స్ కేబీఆర్ పార్కులో బుధవారం ఘనంగా నిర్వహించారు. అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఎంపీ పర్గెన్ ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లు, పిచుకలను సంరక్షించుకోవాలని అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు విధిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం పలు విద్యా సంస్థల విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. విద్యార్థులు పిచుకలను సంరక్షించుకునే విధానంపై గిసిన చిత్రాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అటవీ సంరక్షణాధికారి శివాని డోగ్రా, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

ఎంజీఎం విద్యార్థులకు బహుమతులు



బహుమతులు అందుకున్న విద్యార్థులు

యూసుఫ్‌గూడ, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ అటవీ శాఖ కేబీఆర్ పార్కులో నిర్వహించిన పలు పోటీల్లో యూసుఫ్‌గూడ మహాత్మా గాంధీ మెమోరియల్(ఎంజీఎం)స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఈ పోటీల్లో ఎలకేషన్ విభాగంలో 8వ తరగతి విద్యార్థి హిమవని ప్రథమ స్థానం, డ్రాయింగ్‌లో 3వ తరగతి విద్యార్థిని జినీషా ప్రథమ బహుమతి, 6వ తరగతి విద్యార్థి రితిష్ కుమార్ తృతీయ బహుమతి సాధించారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఎంఎం నాయుడు, ప్రిన్సిపల్ కిరణ్‌నాయుడు అభినందించారు.

ఆమోదగిరి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



పల్లకి సేవ నిర్వహిస్తున్న వేద పండితులు

బంజారాహిల్స్, మార్చి 20(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రి ఆవరణలో ఆమోదగిరి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం స్వామి వారి మూల విరాట్‌కు విశేష అభిషేకం, హోమం, ఆస్పత్రి ఆవరణలో పల్లకీ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అపోలో గ్రూప్ హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ సి ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మహిళలకు ఉపాధి శిక్షణ

పంజాగుట్ట, మార్చి 20(ఆంధ్రజ్యోతి): సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ముస్లిం మహిళలు, యువతకు సఫా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వివిధ ఉపాధి అంశాల్లో శిక్షణ ఇచ్చి, వారి ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చడానికి కృషి చేస్తున్నామని సంస్థ వ్యవస్థాపకురాలు, ఛైర్ పర్సన్ రుబీన్ నఫీజ్ ఫాతిమా తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఫోకస్ సొల్యూషన్ ఎండీ అహ్మద్ అలీ, ప్రోగ్రాం మేనేజర్లు ఇమామ్ హుస్సేన్, మనీషా, రిజ్వానా అక్తర్‌లతో తిజారా ఎనబ్లింగ్ విమెన్ బిజినెస్ పోస్టరును ఆవిష్కరించారు. టైలరింగ్, ఎంబ్రాయిడరీ, వంట, ఆరోగ్యం, ఐటీఈఎస్, రిటైల్ మేనేజ్‌మెంట్, మైక్రో ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ డెవలప్మెంట్ తదితర రంగాల్లో మహిళలు, యువతకు శిక్షణ ఇస్తామన్నారు. మహిళా పారిశ్రామిక వేత్తలకు స్థిరమైన ప్రణాళికలు, సుస్థిరమైన వృద్ధికి సంబంధించి సహాయ సహకారాలు తిజారా ద్వారా అందజేస్తామన్నారు. సమావేశంలో సఫా ప్రతినిధులు పాల్గొన్నారు.

'నేటి తరానికి చెన్నయ్య స్ఫూర్తి'

బోరబండ, మార్చి 20(ఆంధ్రజ్యోతి): అంతరించిపోతున్న యక్షగాన కళారంగాన్ని చెన్నయ్యలాంటి కళాకారులు నేటికీ బతికిస్తున్నారని తెలంగాణ టీవీ డిజిటల్ ఆర్టిస్టు యూనియన్ నాయకులు పృధ్వీరాజ్, పద్మారేఖ, రాజశేఖర్ అన్నారు. శివాని ఆర్ట్ అసోషియేషన్, శ్రీ వైఎస్సార్ మూర్తి చారిట్రబుల్ ట్రస్ట్ సంయుక్త అధ్వర్యంలో కళాతపస్వి మున్నంగి భాస్కరరావు 83వ వర్ధంతి సందర్భంగా బోరబండ సైట్-3కి చెందిన యక్షగాన కళాకారుడు మారెడు చెన్నయ్యకు అవార్డును అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు యక్షగాన పద్యాలాపన అందరికీ రాదని, తండ్రి నుంచి వారసత్వంగా నేర్చుకున్న చెన్నయ్య నేటి తరానికి స్ఫూర్తి అన్నారు. అవార్డును ఇచ్చిన సంస్థకు, మిత్రులకు చెన్నయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నూకరాజు, ఆకేల, రాంమోహన్, కె.పి రెడ్డి పాల్గొన్నారు.

లష్కర్ బరిలో పజ్జన్న?

హైదరాబాద్ సిటీ/సికింద్రాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే టి.పద్మారావుగౌడ్(పజ్జన్న) బరిలో దిగే అవకాశాలున్నాయి. ఈమేరకు పార్టీ అగ్రనేతలు సూత్రప్రాయ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నేడు లేదా 23వ తేదీ తర్వాత అభ్యర్థిత్వంపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశముందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అగ్రనేతల సంకేతాల నేపథ్యంలో పార్టీ శ్రేణులు, ఆయన అభిమానులు కంగ్రాట్స్ పజ్జన్న అంటూ.. వాట్సప్ స్టేటస్‌లు పెట్టుకున్నారు. దీంతో ఆయన పేరు ప్రకటించడం లాంఛనమే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇన్నాళ్లు పలువురు నాయకుల పేర్లు తెరపైకి వచ్చినా, చివరి నిమిషంలో పద్మారావును బరిలోకి దింపాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. గ్రేటర్‌లో పార్టీకి బలం ఉండడం.. ప్రజలకు తెలిసిన నాయకుడిని పోటీ చేయించడం ద్వారా విజయావకాశాలు మెరుగవుతాయన్నది పార్టీ యోచనగా తెలుస్తోంది.

తలసాని విముఖత

అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్‌వాసులు బీఆర్ఎస్‌కు పట్టం కట్టారు. 24 స్థానాల్లో 16 చోట్ల గులాబీ జెండా ఎగిరింది. ఈ పరంపరను లోక్‌సభ ఎన్నికల్లోనూ కొనసాగించాలని పార్టీ భావిస్తోంది. ఈ క్రమంలోనే అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి వ్యవహరిస్తోంది. సికింద్రాబాద్ నుంచి తలసాని శ్రీనివాస్ యాదవ్ తనయుడు సాయికిరణ్ పోటీ చేస్తారని మొదటి నుంచీ ప్రచారం జరిగింది. పార్టీ అధిష్ఠానం మాత్రం శ్రీనివాస్‌యాదవ్‌ను పోటీ చేయాలని సూచించినట్టు తెలిసింది. అందుకు ఆయన సుముఖంగా లేకపోవడంతో పద్మారావు గౌడ్ వైపు పార్టీ మొగ్గు చూపినట్టు సమాచారం. లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ ఎమ్మెల్యేలు గెలిచారు. ఇటీవల ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ హస్తం గూటికి చేరారు. పార్లమెంట్ స్థానంలో మంచి ఆదరణ ఉందని భావిస్తోన్న పార్టీ.. బలమైన నాయకుడిని పోటీ చేయించడం ద్వారా ఇక్కడ ఖాతా తెరవాలనే తలంపుతో ఉన్నట్టు తెలిసింది. ఈ క్రమంలోనే పద్మారావుకు అవకాశం ఇచ్చినట్టు సమాచారం.

నగర రాజకీయాలతో ఐదు దశాబ్దాల అనుబంధం

నగర రాజకీయాలతో పద్మారావుకు ఐదు దశాబ్దాల అనుబంధముంది. 1973లో దివంగత ఇందిరాగాంధీ సమక్షంలో పద్మారావు యువజన కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం యువజన కాంగ్రెస్ నగర, రాష్ట్ర పదవులు నిర్వహించారు. 1977 నుంచి జంటనగరాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారు. 1986లో హిస్సాంగంజ్ మోండా మార్కెట్ కార్పొరేటర్‌గా కాంగ్రెస్ పార్టీ తరఫున విజయం సాధించారు. 1991వరకు కార్పొరేటర్‌గా కొనసాగారు. 2001లో కేసీఆర్ పిలుపు మేరకు టీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. టీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షునిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. 2002 నుంచి 2004 వరకు మళ్లీ కార్పొరేటర్‌గా ఉన్నారు. 2004లో తొలిసారిగా సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. 2014, 2018, 2023లలో కూడా ఆయన అదే పార్టీ నుంచి శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. 2014 జూన్‌లో తెలంగాణ రాష్ట్ర తొలి ఆబ్కారీ, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. 2019 నుంచి 2023 వరకు అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా వ్యవహరించారు. పార్టీలకతీతంగా నగరంలోని చాలా మంది నేతలతో పద్మారావుకు సత్సంబంధాలున్నాయి. ఇది ఎన్నికల్లో ఎంత మేరకు ఉపకరిస్తుందన్నది ఆసక్తికరం కానుంది.

మారుతున్న పేర్లు

బీజేపీ నుంచి సిటింగ్ ఎంపీ కిషన్‌రెడ్డి పేరు ఇప్పటికే ఖరారైంది. ఆయన ప్రచారమూ ప్రారంభించారు. ఊహించని పరిణామాలు జరిగితే తప్ప బీఆర్ఎస్ నుంచి పద్మారావుగౌడ్ పోటీ దాదాపు ఖాయమే. కాంగ్రెస్ నుంచి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను ఖరారు చేసినట్లు తెలుస్తోంది. మంగళవారం జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం జరిగిందని, అధికారిక ప్రకటనే తరువాయి అని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొంటున్నాయి. తొలుత కారు దిగి కాంగ్రెస్ కండువా కప్పుకున్న మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పేరు వినిపించింది. ఆయన సన్నిహితులు కూడా టికెట్ తమ నేతకే అని, రెండో జాబితాలో పేరు ఉంటుందని చెప్పారు. రామ్మోహన్ కూడా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి మద్దతు కూడగట్టే ప్రయత్నం చేశారు. కిషన్‌రెడ్డి, పద్మారావుగౌడ్, నాగేందర్/రామ్మోహన్‌లో ఎవరు బరిలో ఉన్నా.. ఇక్కడి హోరాహోరీగా త్రిముఖ పోరు జరుగుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

ప్రమాదాల నివారణకు పోలీస్ బొమ్మ

- ట్రాఫిక్ పోలీసుల వినూత్న ఆలోచన



బేగంపేట ఫ్లైఓవర్ డివైడర్‌పై ట్రాఫిక్ పోలీసు బొమ్మను ఆవిష్కరిస్తున్న ట్రాఫిక్ డీసీపీ సుబ్బరాయుడు, అదనపు డీసీపీ రంగారావు, ఏసీపీ శంకర్‌రాజు

బేగంపేట, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): రెండు ఫ్లైఓవర్ మధ్యలో డివైడర్ ఉంది. రాత్రి సమయంలో వేగంగా వచ్చే వాహనాలకు దగ్గరకు వచ్చే వరకు అక్కడ డివైడర్ ఉందనే విషయం అర్థంకాదు.. దీంతో అక్కడ నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇక్కడ ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు వినూత్నంగా ఆలోచించి స్థానిక వరుణ్ మోటార్స్ వారితో మాట్లాడి అచ్చం మనిషిని పోలినట్టు ట్రాఫిక్ పోలీసు బొమ్మను (మానెక్విన్) డివైడర్‌పై ఏర్పాటు చేశారు. నెమ్మదిగా ప్రయాణించాలనే సూచిక చూపుతూ, రేడియంతో ట్రాఫిక్ దుస్తులు ధరించిన బొమ్మను ఏర్పాటు చేశారు. అచ్చం ట్రాఫిక్ పోలీసు అక్కడ నిలబడి సంజ్ఞలు చేస్తున్నట్టు కనిపిస్తున్నది. దీంతో వాహనదారులు నెమ్మదించడంతో పాటు ఇక్కడ ప్రమాదాలు తగ్గేందుకు అవకాశం ఉంది. వరుణ్ మోటార్స్ సహకారంతో ఏర్పాటు చేసిన బొమ్మను బుధవారం ట్రాఫిక్ డీసీపీ ఎల్.సుబ్బరాయుడు, అదనపు డీసీపీ ఎస్. రంగారావు, ఏసీపీ శంకర్‌రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన సీపీ రాధాకృష్ణన్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీటీడీ బోర్డు లోకల్ అడ్వైజరీ కమిటీ మెంబర్, శ్రీమాన్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ అనుప్ చక్రవర్తి - పంజాగుట్ట, మార్చి 20 (ఆంధ్రజ్యోతి)

సూపర్ సీనియర్ సిటిజన్స్‌కు ఉగాది పురస్కారాలు

సనత్‌నగర్, మార్చి 20(ఆంధ్రజ్యోతి): తన అనుభవంతో సమాజాన్ని చైతన్యపరిచే బాధ్యతను నిర్వహిస్తున్న వయో వృద్ధులు (80 ఏళ్లు దాటిన వారు) సూపర్ సీనియర్ సిటిజన్స్‌కు ఉగాది పురస్కారాలను అందజేయనున్నట్టు మోడల్ కాలనీ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జీహెచ్ఎంసీ ఆసరా సర్కిల్ కమిటీ ఉపాధ్యక్షుడు జేఎస్‌టీ శాయి తెలిపారు. 60 సంవత్సరాలు దాటి సమాజ సేవ చేస్తున్న వారు తమ దరఖాస్తులను ఈనెల 30లోగా తమకు అందజేయాలని సూచించారు. వివరాలకు 94408 94873, 94408 94873 నెంబర్లపై సంప్రదించాలని కోరారు.

'రియల్ ఎస్టేట్ కుప్పకూలుతోంది'

హైదరాబాద్, మార్చి 20(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో రియల్‌ఎస్టేట్ వ్యాపారం 20ఏళ్ల అధమ స్థాయికి పడిపోయిందని తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నారగొని ప్రవీణ్ కుమార్ అన్నారు. ప్రభుత్వం రియల్‌ఎస్టేట్ వ్యాపార అభివృద్ధికి చర్యలు తీసుకోకపోతే వ్యాపారులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, ఉపాధి కోల్పోయే అవకాశాలు ఉన్నాయని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నగరంలో అపార్ట్‌మెంట్లలో లక్షల కొలది ఫ్లాట్లు అమ్ముడు పోక బిల్డర్లు తలలు పట్టుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్తగా హెచ్ఎండీఏ, డీటీసీపీ లేఅవుట్లు చేసిన వారు ప్లాట్లు అమ్ముడుపోక నిరాశతో ఉన్నారని, ప్రభుత్వానికి అత్యధిక ఆదాయం తీసుకొచ్చే రియల్‌ఎస్టేట్ వ్యాపార అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

ముగ్గురు చిన్నారుల అదృశ్యం

హైదరాబాద్ సిటీ, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): లేక్ వ్యూ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంఎస్ మక్తాలో ఒకే రోజు ముగ్గురు చిన్నారులు అదృష్టమైన ఘటన కలకలం రేపింది. ఎంఎస్ మక్తాకు చెందిన షేక్ ఆఫాన్ (8) బుధవారం ఇంటి వద్ద ఆడుకుంటూ కనిపించకుండా పోయాడు. దాంతో తల్లిదండ్రులు చుట్టూ పక్కల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో నెక్లెస్ రోడ్ పోలీస్ స్టేషన్(లేక్ వ్యూ)లో ఫిర్యాదు చేశారు. అప్పటికే మరో ఇద్దరు చిన్నారులు అదృశ్యమైనట్టు పోలీసులకు ఫిర్యాదు అందినట్టు తెలిసింది. ఒకే రోజు ఒకే ప్రాంతానికి చెందిన ముగ్గురు చిన్నారులు అదృశ్యమవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు చిన్నారుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

ఎర్రగడ్డ, మార్చి 20(ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎర్ర కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో వివిధ పార్టీ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షులు దూడల రవి గౌడ్, నాయకులు భవానీ శంకర్, బి అశోక్, పోతురాజు నర్సింగరావు, పేగడ ఆకాష్, మధు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

లష్కర్ బరిలో పజ్జన్న?

హైదరాబాద్ సిటీ/సికింద్రాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే టి.పద్మారావుగౌడ్ (పజ్జన్న) బరిలో దిగే అవకాశాలున్నాయి. ఈ మేరకు పార్టీ అగ్రనేతలు సూత్రప్రాయ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. నేడు లేదా 23 తర్వాత అభ్యర్థిత్వంపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశముందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అగ్రనేతల సంకేతాల నేపథ్యంలో పార్టీ శ్రేణులు, ఆయన అభిమానులు కంగ్రాట్స్ పజ్జన్న అంటూ.. వాట్సాప్ స్టేటస్‌లు పెట్టుకున్నారు. దీంతో ఆయన పేరు ప్రకటించడం లాంఛనమే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇన్నాళ్లు పలువురు నాయకుల పేర్లు తెరపైకి వచ్చినా, చివరి నిమిషంలో పద్మారావును బరిలోకి దింపాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. గ్రేటర్‌లో పార్టీకి బలం ఉండడం.. ప్రజలకు తెలిసిన నాయకుడిని పోటీ చేయించడం ద్వారా విజయావకాశాలు మెరుగవుతాయన్నది పార్టీ యోచనగా తెలుస్తోంది.


పద్మారావుగౌడ్

తలసాని విముఖత..

అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్‌వాసులు బీఆర్ఎస్‌కు పట్టం కట్టారు. 24 స్థానాల్లో 16 చోట్ల గులాబీ జెండా ఎగిరింది. ఈ పరంపరను లోక్‌సభ ఎన్నికల్లోనూ కొనసాగించాలని పార్టీ భావిస్తోంది. ఈ క్రమంలోనే అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి వ్యవహరిస్తోంది. సికింద్రాబాద్ నుంచి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తనయుడు సాయికిరణ్ పోటీ చేస్తారని మొదటి నుంచీ ప్రచారం జరిగింది. పార్టీ అధిష్ఠానం మాత్రం శ్రీనివాస్‌యాదవ్‌ను పోటీ చేయాలని సూచించినట్టు తెలిసింది. అందుకు ఆయన సుముఖంగా లేకపోవడంతో పద్మారావుగౌడ్ వైపు పార్టీ మొగ్గు చూపినట్టు సమాచారం. లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ ఎమ్మెల్యేలు గెలిచారు. ఇటీవల ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ హస్తం గూటికి చేరారు. పార్లమెంట్ స్థానంలో మంచి ఆదరణ ఉందని భావిస్తోన్న పార్టీ.. బలమైన నాయకుడిని పోటీ చేయించడం ద్వారా ఇక్కడ ఖాతా తెరవాలనే తలంపుతో ఉన్నట్టు తెలిసింది. ఈ క్రమంలోనే పద్మారావుకు అవకాశం ఇచ్చినట్టు సమాచారం.

మారుతున్న పేర్లు..

బీజేపీ నుంచి సిటింగ్ ఎంపీ కిషన్‌రెడ్డి పేరు ఇప్పటికే ఖరారైంది. ఆయన ప్రచారమూ ప్రారంభించారు. ఊహించని పరిణామాలు జరిగితే తప్ప బీఆర్ఎస్ నుంచి పద్మారావుగౌడ్ పోటీ దాదాపు ఖాయమే. కాంగ్రెస్ నుంచి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను ఖరారు చేసినట్లు తెలుస్తోంది. మంగళవారం జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం జరిగిందని, అధికారిక ప్రకటనే తరువాయి అని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొంటున్నాయి. తొలుత కారు దిగి కాంగ్రెస్ కండువా కప్పుకున్న మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పేరు వినిపించింది. ఆయన సన్నిహితులు కూడా టికెట్ తమ నేతకే అని, రెండో జాబితాలో పేరు ఉంటుందని చెప్పారు. రామ్మోహన్ కూడా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి మద్దతు కూడగట్టే ప్రయత్నం చేశారు. కిషన్‌రెడ్డి, పద్మారావుగౌడ్, నాగేందర్/రామ్మోహన్‌లో ఎవరు బరిలో ఉన్నా.. ఇక్కడ హోరాహోరీగా త్రిముఖ పోరు జరుగుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

నగర రాజకీయాలతో ఐదు దశాబ్దాల అనుబంధం

నగర రాజకీయాలతో పద్మారావుకు ఐదు దశాబ్దాల అనుబంధముంది. 1973లో దివంగత ఇందిరా గాంధీ సమక్షంలో పద్మారావు యువజన కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం యువజన కాంగ్రెస్ నగర, రాష్ట్ర పదవులు నిర్వహించారు. 1977 నుంచి జంటనగరాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారు. 1986లో హిస్సాంగంజ్ మోండా మార్కెట్ కార్పొరేటర్‌గా కాంగ్రెస్ పార్టీ తరఫున విజయం సాధించారు. 1991వరకు కార్పొరేటర్‌గా కొనసాగారు. 2001లో కేసీఆర్ పిలుపు మేరకు టీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. టీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. 2002 నుంచి 2004 వరకు మళ్లీ కార్పొరేటర్‌గా ఉన్నారు. 2004లో తొలిసారిగా సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. 2014, 2018, 2023లో కూడా ఆయన అదే పార్టీ నుంచి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. 2014 జూన్‌లో తెలంగాణ రాష్ట్ర తొలి ఆబ్కారీ, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. 2019 నుంచి 2023 వరకు డిప్యూటీ స్పీకర్‌గా వ్యవహరించారు. పార్టీలకతీతంగా నగరంలోని చాలామంది నేతలతో పద్మారావుకు సత్సంబంధాలున్నాయి. ఇది ఎన్నికల్లో ఎంతమేరకు ఉపకరిస్తుందన్నది ఆసక్తికరం కానుంది.


కవాతులో చిలకలగూడ డివిజన్ ఏసీపీ జైపాల్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు

పోలీసుల కవాతు

బౌద్ధనగర్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికలు, రంజాన్ పండుగను పురస్కరించుకుని బుధవారం రాత్రి పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ (కవాతు)ను నిర్వహించారు. చిలకలగూడ నుంచి వారాసిగూడ చౌరస్తా వరకు నిర్వహించిన కవాతులో చిలకలగూడ డివిజన్ ఏసీపీ జైపాల్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు అనుదీప్ (చిలకలగూడ), సైదులు (వారాసిగూడ), పద్మ(లాలాగూడ), డీఐ రమేష్‌గౌడ్, అడ్మిన్ ఎస్సైలు బాలరాజు, సుధాకర్, ఎస్సైలు జ్ఞానేశ్వర్, కిషోర్, ఆంజనేయులు, సబిత, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు. మైలార్‌గడ్డ, సీతాఫల్‌మండి, నామాలగుండు, శ్రీదేవి నర్సింగ్‌హోం మీదుగా వారాసిగూడ చౌరస్తా వరకు కవాతు నిర్వహించారు.


సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

కిషన్‌రెడ్డిని గెలిపించాలి

బౌద్ధనగర్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డిని గెలిపించాలని మహంకాళి, సికింద్రాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి మేకల సారంగపాణి కోరారు. నామాలగుండు బీఎస్ఆర్ గార్డెన్‌లో బుధవారం బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కమిటీ కార్యదర్శి ఆకారం రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు కన్వీనర్ కందాడి నాగేశ్వరరెడ్డి, కనకట్ల హరి, నాయకులు అంబాల రాజేశ్వరరావు, వీరన్న, రాజేశ్, శారదామల్లేష్ పాల్గొన్నారు.


రామన్నకుంట చెరువులో క్రికెట్ ఆడుతున్న యువకులు

ఎండిన రామన్నకుంట చెరువు

చుట్టుపక్కల ప్రాంతాల్లో నీటి కటకట

బోయినపల్లి, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది ఎండలు మండుతుండడంతో బోయినపల్లి, రామన్నకుంట చెరువు ఎండిపోయింది. ఒకప్పుడు చెరువు నీటితో కళకళలాడుతుండేది. చుట్టుపక్కల బోరు బావుల్లో సమృద్ధిగా నీరుండేది. కాలక్రమేణా చెరువు కబ్జాకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. చెరువులో నీరు లేకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో నీటి కటకట మొదలైంది. బోరుబావుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే రానున్న రోజుల్లో పరిస్థితులు ఎలా ఉంటాయో ఊహించవచ్చు. సుందరీకరణ పేరుతో గత పాలకులు వర్షం నీటిని బయటకు వదిలారని, దీంతో తమ బోరు బావుల్లో నీరు అడుగంటిందని చుట్టుపక్కల నివాసముంటున్న ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువు ఎండిపోవడంతో యువకులు క్రికెట్ ఆడుకుంటున్నారు.


మ్యాన్‌హోల్ నుంచి బాటిళ్లలో నీరు నింపుకుంటున్న పారిశుధ్య కార్మికులు

మంచినీటి కోసం కార్మికుల తంటా!

బోయినపల్లి, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): ఎండలు మండుతుండడంతో రోడ్లపై విధులు నిర్వహించే కార్మికులు దాహం కోసం నానా కష్టాలు పడుతున్నారు. బోయినపల్లి కంటోన్మెంట్ బోర్డు 6వ వార్డు పరిధిలో పనిచేసే పారిశుధ్య కార్మికులు ప్రధాన రహదారిలోని మంచినీటి పైపులైన్ మ్యాన్‌హోల్ నుంచి నీరు పట్టుకుంటున్నారు. చుట్టుపక్కల దుకాణాల్లో పనిచేసే సిబ్బంది కూడా ఇక్కడే మంచినీటిని పట్టుకుంటున్నారు. ప్రమాదమని తెలిసి కూడా నీటి కోసం తిప్పలు పడుతున్నారు. ప్రధాన రహదారి కావడంతో ప్రమాదం జరిగే అవకాశముంది.

బాస్కెట్‌బాల్ సెమీస్‌లో వైఎంసీఏ



హైదరాబాద్ ఆంధ్రజ్యోతి (క్రీడాప్రతినిధి): స్పోర్ట్స్ రైటర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (ఎస్‌డబ్ల్యూఏటీ) నిర్వహిస్తున్న శామ్యూల్ వసంత్ కుమార్ స్మారక బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో వైఎంసీఏ సికింద్రాబాద్ జట్టు సెమీఫైనల్స్ చేరింది. వైఎంసీఏ సికింద్రాబాద్‌లో జరిగిన ఈ పోటీల్లో వైఎంసీఏ జట్టు 68-36తో లయోలా అకాడమీ టీమ్‌పై ఘన విజయం సాధించి, టైటిల్‌కు చేరువైంది. వైఎంసీఏ ఆటగాళ్లు వివేక్ (31 పాయింట్లు), రోహన్ (17 పాయింట్లు) ఆ జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించారు.


మాట్లాడుతున్న బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్

బీసీలకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలి

రాంనగర్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): బీసీలకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలో బీసీ రాజ్యాధికార సమితి కార్యాలయంలో జరిగిన బీసీ మేధావుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బీసీలకు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, జి.ఆనందం, బోనం ఊర్మిళ, కొండ స్వామి, పుష్పలత, స్వప్న, ప్రొఫెసర్ ప్రభంజన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో ఉన్నత శిఖరాలు చేరాలి

- రైల్వే డిగ్రీ కళాశాల వార్షికోత్సవంలో చైర్మన్ ఆర్.కిషోర్‌బాబు


ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులతో ముఖ్య అతిథి కిషోర్‌బాబు, ప్రిన్సిపల్ భాష్యం, తదితరులు

చిలకలగూడ, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు లక్ష్యాలను నిర్ణయించుకుని కష్టపడి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్‌ఆఫీసర్, రైల్వే డిగ్రీ కాలేజీ చైర్మన్ ఆర్.కిషోర్‌బాబు పేర్కొన్నారు. తార్నాకలోని రైల్వే డిగ్రీ కాలేజీ 47వ వార్షికోత్సవం కళాశాల ఆవరణలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పీసీపీఓ కిషోర్‌బాబు మాట్లాడుతూ భారతీయ రైల్వేలో ఒక్క సికింద్రాబాద్‌లోనే డిగ్రీ కాలేజీ ఉందని గుర్తు చేశారు. పోటీప్రపంచంలో రాణించాలంటే విద్యార్థులు చిన్నతనం నుంచే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. రైల్వే ఉద్యోగులు, కార్మికులకు విద్య, వైద్యంలో మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కళాశాల వార్షిక సంచిక ఉదయినిని ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.భాష్యం మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ విద్యనభ్యసించిన వారు అనేక రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. త్వరలో బాస్కెట్‌బాల్ గ్రౌండ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వివిధ రంగాల్లో కళాశాల సాధించిన ప్రగతిని వివరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

రాజకీయ పునాది ఇక్కడే : ఎన్.రాంచంద్రరావు, మాజీ ఎమ్మెల్సీ



రైల్వే డిగ్రీ కాలేజీలో చదివా. మూడుసార్లు కాలేజీ ప్రెసిడెంట్‌గా గెలిచా. నా రాజకీయ జీవితం ఇక్కడి నుంచే ప్రారంభమైంది. నాన్న ఉస్మానియా ఇంజనీరింగ్ కాలేజీలో ప్రొఫెసర్‌గా పనిచేయడంతో తార్నాకలో క్వార్టర్ ఉండేది. కాలేజీకి వచ్చి వెళ్లేందుకు వీలుగా ఉండేది. డిగ్రీ తరువాత ఉస్మానియాలో లా చదివా. రైల్వే డిగ్రీ కాలేజీతో అనుబంధం విడదీయరానిది. 47వ వార్షికోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉంది.

సీటు కోసం పోటీ ఉండేది : జోసెఫ్ సుధాకర్, ఫస్ట్‌బ్యాచ్ విద్యార్థి



1977లో రైల్వే డిగ్రీ కాలేజీ ప్రారంభమైంది. 1977-80 విద్యా సంవత్సరంలో బీఎస్సీ చదివా. విశాలమైన మైదానం, మంచి ల్యాబ్, సిబ్బంది, ఆరోగ్యకరమైన పరిసరాలు ఉండేవి. యాదృచ్ఛికంగా రైల్వేలోనే ఉద్యోగం వచ్చింది. సీనియర్ సెక్షన్ విధులు నిర్వహించి ఇటీవలే పదవీ విరమణ చేశా. అప్పట్లో ఈ కాలేజీలో సీటు రావటం చాలా కష్టంగా ఉండేది. సీటు కోసం చాలా పోటీ ఉండేది.


టీటీడీపీ కార్యదర్శి జే.నర్సింగరావు మంగళవారం తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యుడు అరవింద్‌కుమార్ గౌడ్‌ను ఆయన నివాసంలో కలిశారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో పార్టీ అభ్యర్థి పోటీ గురించి చర్చించారు. - (తిరుమలగిరి,ఆంధ్రజ్యోతి)

సూపర్ సీనియర్ సిటిజన్స్‌కు ఉగాది పురస్కారాలు

సనత్‌నగర్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): తన అనుభవంతో సమాజాన్ని చైతన్యపరిచే బాధ్యత నిర్వహిస్తున్న సూపర్ సీనియర్ సిటిజన్స్‌కు (80 ఏళ్లు దాటిన వారు) ఉగాది పురస్కారాలు అందజేయనున్నట్లు మోడల్ కాలనీ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, జీహెచ్ఎంసీ ఆసరా సర్కిల్ కమిటీ ఉపాధ్యక్షుడు జేఎస్‌టీ.శాయి తెలిపారు. 60 సంవత్సరాలు దాటి సమాజ సేవ చేస్తున్న వారు దరఖాస్తులను ఈ నెల 30లోగా తమకు అందజేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు 94408 94873, 94408 94873 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

బల్కంపేటలో ఆటో చోరీ

అమీర్‌పేట, మార్చి 20(ఆంధ్రజ్యోతి): బల్కంపేటలో పట్టపగలు చోరీ జరిగింది. లాక్ వేసి రోడ్డు పక్కన పార్క్ చేసిన ప్యాసింజర్ ఆటోను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకు పోయారు. ఈ సంఘటనకు సంబంధించి డీఐ జానకిరామ్ తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడ అడవి దేవరపల్లికి చెందిన గురు లింగం బతుకు దెరువు కోసం నగరానికి వచ్చి బల్కంపేట ఆంధ్రా బ్యాంక్ లైన్‌లోని ఓ అద్దె ఇంట్లో ఉంటూ ఆటో నడిపిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. రోజు మాదిరిగానే ఉదయం ఆటో నడుపేందుకు వెళ్లి మధ్యాహ్నం 1 గంటకు ఇంటికి వచ్చి హ్యాండిల్ లాక్ వేసి రోడ్డు పక్కన నిలిపి భోజనం చేసేందుకు వెళ్లాడు. ఈ వ్యవధిలోనే గుట్టు చప్పుడు కాకుండా ఆటోను దొంగిలించుకు పోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సీసీ ఫుటేజ్‌లను జల్లెడ పడుతున్నారు.

సికింద్రాబాద్ స్టేషన్‌లో తనిఖీలు


రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల లగేజీలను తనిఖీ చేస్తున్న జీఆర్‌పీ పోలీసులు

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ సలీమా, డీఎస్పీ జావీద్ ఆదేశాలతో జీఆర్‌పీ సీఐ సాయిఈశ్వర్ గౌడ్, ఎస్సై మాజీద్, కానిస్టేబుళ్లు బుధవారం రాత్రి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పార్సిల్ కార్యాలయంలో, రైళ్లలో ప్రయాణికుల లగేజీలను తనిఖీ చేశారు. రైళ్లలో ప్రయాణం చేసే సమయంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే 131 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని సీఐ కోరారు. రైల్వేస్టేషన్ వెయిటింగ్ హాళ్లతో పాటు ప్లాట్‌ఫాంపై నిలబడి ఉన్న ప్రయాణికులను సైతం తనిఖీ చేశారు.

ఐటీఐని తరలించొద్దు..

- టీడీపీ ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన


విద్యార్థులతో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన

సనత్‌నగర్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్‌లోని పారిశ్రామిక అవసరాల కోసం సుమారు 40 సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన ప్రభుత్వ ఐటీఐని మార్చమని మెమో జారీ చేయడం దారుణమని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన అన్నారు. బుధవారం ఐటీఐని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు సాంకేతిక విద్యను దూరం చేసే ప్రయత్నమని ఆరోపించారు. కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించాలనే దురుద్దేశంతో ఐటీఐని మల్లేపల్లికి మార్చడం సరికాదని దీనిపై ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని అన్నారు. గతంలో సనత్‌నగర్ ఐటీఐకి సంబంధించి రెండు భవనాలు కేటాయించగా కాలక్రమేణే ఒక ఐటీఐని అపార్ట్‌మెంట్‌గా మార్చారని, రెండో భవనంలోని ఐటీఐ భూమిని కబ్జా చేసేందుకు చూస్తున్నారని ఆరోపించారు. దీనిపై తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందని, ప్రభుత్వం ఐటీఐని మార్చాలన్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆమె వెంట టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పర్లపల్లి రవీందర్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి అజయ్, చీమ మహేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గణేష్, రాష్ట్ర కార్యదర్శి వినయ్ గౌడ్ ఉన్నారు. ఐటీఐ మార్పుపై కళాశాల ప్రిన్సిపల్‌ను వివరణ కోరగా భవనం లీజు పూర్తి కావడంతో మార్చుతున్నట్లు తెలిపారు.

ప్రమాదాల నివారణకు పోలీస్ బొమ్మ

- ట్రాఫిక్ పోలీసుల వినూత్న ఆలోచన


బేగంపేట ఫ్లైఓవర్ డివైడర్‌పై ట్రాఫిక్ పోలీసు బొమ్మను ఆవిష్కరిస్తున్న ట్రాఫిక్ డీసీపీ సుబ్బరాయుడు, అదనపు డీసీపీ రంగారావు, ఏసీపీ శంకర్‌రాజులు

బేగంపేట, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): రెండు ఫ్లైఓవర్ మధ్యలో డివైడర్ ఉంది. రాత్రి సమయంలో వేగంగా వచ్చే వాహనాలకు దగ్గరకు వచ్చే వరకు అక్కడ డివైడర్ ఉందనే విషయం అర్థంకాదు.. దీంతో అక్కడ నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇక్కడ ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు వినూత్నంగా ఆలోచించి స్థానిక వరుణ్ మోటా ర్స్ వారితో మాట్లాడి అచ్చం మనిషిని పోలినట్టు ట్రాఫిక్ పోలీసు బొమ్మను (మానెక్విన్) డివైడర్‌పై ఏర్పాటు చేశారు. నెమ్మదిగా ప్రయాణించాలనే సూచిక చూపుతూ, రేడియంతో ట్రాఫిక్ దుస్తులు ధరించిన బొమ్మను ఏర్పాటు చేశారు. అచ్చం ట్రాఫిక్ పోలీసు అక్కడ నిలబడి సంజ్ఞలు చేస్తున్నట్టు కనిపిస్తున్నది. దీంతో వాహనదారులు నెమ్మదించడంతో పాటు ఇక్కడ ప్రమాదాలు తగ్గేందుకు అవకాశం ఉంది. వరుణ్ మోటార్స్ సహకారంతో ఏర్పాటు చేసిన బొమ్మను బుధవారం ట్రాఫిక్ డీసీసీ ఎల్.సుబ్బరాయుడు, అదనపు డీసీసీ ఎస్. రంగారావు, ఏసీపీ శంకర్‌రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

పులిపిరికి అరుదైన చికిత్స

▸▸ ఆకుపసరుతో నిమిషాల్లో తొలగింపు


పులిపిర్లపై చికిత్స చేస్తున్న దృశ్యం

హైదరాబాద్, మార్చి 20: పులిపిర్లకు వడియార మల్లికార్జున (విశిష్ట పురస్కారం మరియు జాతీయస్థాయిలో "వైద్యశ్రీ" అవార్డు గ్రహీత) అరుదైన చికిత్స అందిస్తున్నారు. ఆకు పసరుతో నిమిషాల్లో శరీరంపై ఉన్న పులిపిర్లు తొలగిస్తామంటున్నారు. హైదరాబాద్‌లోని బాలాపూర్ రోడ్డు, ధాతునగర్ కమ్యూనిటీ హాల్, రోడ్ నం.10, జై జగదాంబ ట్రేడర్స్ ఎదురుగా ఆయన పులిపిర్లకు చికిత్స అందిస్తున్నారు. ఈ నెల 20, 21, 22, 23 తేదీల్లో నాలుగు రోజుల పాటు వాటికి చికిత్స అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం పలువురికి పులిపిర్లు తొలగించారు.

చికిత్స పొందిన మహిళ మాటల్లో: గతంలో ఒక మహిళ పులిపిర్లతో (అంతర్భాగాలు) ఎవరికి చూపించలేక బాధపడుతుండగా స్త్రీలకు ఇక్కడ ప్రత్యేకంగా సేవలు అందిస్తున్నారని తెలిసి ఇక్కడికి రాగా పరిష్కారం లభించడంతో సంతోషంగా ఉందని తెలిపారు. మరికొందరితో చర్చించి చికిత్సను గురించి పూర్తిగా తెలియపరిచి వారిని కూడా తనతో పాటు ఇక్కడికి తీసుకురావడం వారు కూడా చికిత్స అనంతరం సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఏ రకమైన పులిపిరినైనా సరే తాము సేకరించిన పొడిని తడిపిన దూదితో పులిపిరిపై అద్ది తక్షణమే తొలగిస్తామన్నారు. అనంతరం అదే పొడి మళ్లీ పులిపిరి తొలగించిన ప్రదేశంలో అద్దుతామన్నారు. ఈ వైద్యం అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 9440251969 నెంబర్లులోని సంప్రదించాలన్నారు.

రైల్లో ఊరెళ్లేటప్పుడు జాగ్రత్త!

- మహిళలు నగలు ధరించొద్దు
- ప్రయాణికులతో అప్రమత్తంగా ఉండాలి
- సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ సలీమా

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): రైళ్లలో ప్రయాణించే సమయంలో మహిళలు బంగారు ఆభరణాలు ధరించవద్దని సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ సలీమా సూచించారు. రద్దీ సమయంలో దొంగలు నగలు తస్కరిస్తారని చెప్పారు. ప్రయాణికుల భద్రత కోసం రైల్వే అదనపు డీజీపీ మహంతి ఆదేశాల మేరకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో కరపత్రాలు పంపిణీ చేస్తూ జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. సికింద్రాబాద్ స్టేషన్‌లో ప్రయాణికులకు భద్రత కల్పించేందుకు ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నామని, రైళ్లలో ప్రయాణం చేసేటప్పుడు ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, నేరాలు జరిగితే వెంటనే పోలీస్ కంట్రోల్ రూంకు సమాచారం ఇవ్వాలని సూచించారు. రెండు రోజుల క్రితం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వెయిటింగ్ హాలులో ప్రయాణికుల బ్యాగులను తస్కరిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని పది ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.


సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ సలీమా

పాటించాల్సిన సూచనలు

- స్టేషన్‌లో రైలెక్కే సమయంలో క్యూ పద్ధతి పాటించాలి
- కదులుతున్న రైలెక్కడం వల్ల ప్రమాదం సంభవిస్తుంది.
- రైలెక్కే సమయంలో లగేజీ సరిచూసుకోవాలి.
- వెనుక ఉన్న వారిని గమనించాలి
- ప్రయాణం చేసే సమయంలో తోటి ప్రయాణికులిచ్చే తినుబండారాలు, శీతల పానీయాలు తీసుకోవద్దు.
- కొంతమంది దొంగలు ప్రయాణికుల్లా నటిస్తుంటారు. వారి మాటలకు మోసపోవద్దు.
- కిటికీల వద్ద కూర్చునే మహిళా ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలి
- లగేజీ చోరీకి గురైతే వెంటనే టీటీకి ఫిర్యాదు చేయాలి.
- సెల్‌ఫోన్ చార్జింగ్ పెట్టి నిద్రపోవద్దు.
- రైల్వేస్టేషన్ వెయిటింగ్ హాల్‌లో సెల్‌ఫోన్లను చార్జింగ్ పెట్టి నిర్లక్ష్యంగా ఉండకూడదు.